TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 247 | మంగళవారం మే 13 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో
# సిఎం రేవంత్ భేటీ

### ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ



**హైదరాబాద్,మే12**
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

» ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి » పాక్ పౌరులకు నష్టం కలగుండా దాడులు » ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం » అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు » ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి

**న్యూఢిల్లీ,మే12 :**
పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు.

మిగతాద్ది 2 లో

## హైదరాబాద్ మెట్రోకు అరుదైన గౌరవం

» పరిశోధన పత్రం ప్రచురించిన హార్వర్డ్ యూనివర్సిటీ
» ప్రపంచంలోనే అతి పెద్ద పీపీపీ మెట్రోగా గుర్తింపు
» హెచ్ఎంఆర్ విజయాలను కేస్ స్టడీగా తీసుకున్న వైనం



**హైదరాబాద్:**
హైదరాబాద్ మెట్రోరైల్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ మెట్రోపై పరిశోధన పత్రాన్ని సమర్పించింది.

2లో..



## రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్:**
తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు.

2 లో

**అమ్మ చారిటబుల్ ట్రస్టు**
మెట్‌పల్లి,జి॥జగిత్యాల    సెల్: 7288888832



**గట్టిపెల్లి విఘ్నేష్**
(మెట్‌పల్లి) గారి పుట్టినరోజు సందర్భముగా
అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో...
పేద ప్రజలకి అన్నదానం చేయడం జరిగింది.
అమ్మ నాన్న: రాజ్ కుమార్-లావణ్య    చెల్లెలు: మానస
ప్రత్యేక శుభాకాంక్షలతో... బాబాయ్ పిన్ని : రాజ-శేఖర్-లతిక

## గుజరాత్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆపరేషన్



**సూరత్:**
సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు గుజరాత్‌లో ఆపరేషన్ చేపట్టారు. పలు కేసుల్లో నిందితులుగా ఉన్న 20 మందిని అరెస్టు చేశారు. సూరత్‌లో వారిని అరెస్టు చేసి హైదరాబాద్ తీసుకొచ్చారు. ఈ నిందితులపై తెలంగాణలో 60, దేశ వ్యాప్తంగా 515పైగా కేసులు నమోదై ఉన్నాయి. నిందితుల కోసం సూరత్ వెళ్లిన పోలీసులు.. రెండు బృందాలుగా విడిపోయి 10 రోజుల పాటు ఆపరేషన్ కొనసాగించారు. నిందితుల్లో ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు, డీసీబీ బ్యాంకు వాపి బ్రాంచ్ రిలేషన్‌షిప్ మేనేజర్ ఉన్నట్లు గుర్తించారు. పెట్టుబడుల పేరుతో, పార్ట్ టైం జాబ్ సహా ఇతర నేరాల కేసుల్లో వీరంతా నిందితులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి నుంచి 20 మొబైల్స్, 28 సిమ్‌కార్డులు, 4 ఏటీఎం కార్డులు, 5 చెక్కుబుక్‌లు, 2 రబ్బర్ స్టాంపులు, ఇతర డాక్యుమెంట్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## తెలంగాణలో నలుగురు ఆర్టీఐ కొత్త కమిషనర్లు వీళ్లే..




ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసి ని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

## 20 మంది మావోయిస్టుల మృతి.. కుటుంబ సభ్యులకు అప్పగింత



**చర్ల:**
తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ఉసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా గత నెల 22 నుంచి 17 రోజుల పాటు మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భారీ ఆపరేషన్ జరిగిన సంగతి తెలిసిందే. ఇక్కడి అటవీ ప్రాంతంలో మే 7న జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందిన 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న భద్రత బలగాలు.. వాటిని బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియ ముగిసినట్లుగా పోలీసులు సోమవారం వెల్లడించారు. 11 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## కొన్ని చేమంతులమ్మా!



'వాన కురిసినప్పుడే గదెయ్ నువు జడేసేది' అంటుంది నామిని సుబ్రహ్మణ్యం నాయుడు కథల్లో ఒక పాత్ర మరో పాత్రతో. వాన కురిసినప్పుడు జడ వేయడం ఏమిటి? అనంటే అసలు ఆ పాత్రకు జడేసుకునే టైమే ఉండదన్నమాట. నూనె రాసుకోవడం ఇంకా పెద్దమాట. తైల సంస్కారం లేక కేశ పోషణ పట్టించుకోక చిక్కిరి బిక్కిరి జుట్టుతో బతకడమే పెద్దపనిగా ఉన్న ఆ పాత్ర మీద దయతో వాన కురిస్తే, జుట్టును పూర్తిగా తడిపితే, అప్పుడామె ఇదే అదనుకొని ఆ తడి మీద దువ్వెనతో జడను సవరించుకుంటుంది. బహుశా అప్పుడామె అద్దంలో చూసుకోవచ్చు. ఆ పెదాలకు నవ్వుంటుందని గుర్తు చేసుకోవచ్చు. చిన్నారి పిల్ల దుర్గ తనకు తానే గొప్ప బంగారు బొమ్మే! ఆ పిల్ల ఒంటి మీద ఏముందని? పట్టు వస్త్రాలా? బంగారు ఆభరణాలా? బొట్టు బిళ్లలా? జడ కుప్పెలా? ముతక వస్త్రాన్ని చుట్టుకుని బుజ్జి తమ్ముణ్ణి వెంటేసుకుని తుంగ పొదల మైదానాల్లో వనకన్యలా తిరుగుతూ ఉంటుంది. కాస్త అలంకరించుకుందామని అనుకుందేమో... పక్కింటిలో పూసలదండ దొంగిలిస్తుంది. ఆ చిన్నాచితక దండకు పెద్ద రాద్ధాంతం. చివరకు దుర్గ ఆ దండ వేసుకోనే వేసుకోదు. వానలో తడిసి జబ్బు చేసి చనిపోతుంది. ఆమెను దాచి పెట్టిన నేల మీద అందమైన గడ్డిపూలు పూసే ఉంటాయి– 'పథేర్ పాంచాలి' నవలలో! యానాదుల ఆడపిల్లలు మన ఆడపిల్లలకు సమానమా? యానాదులు అనేవారు మన లెక్కన మనుషులేనా? నువ్వేమనుకుంటే వాళ్లకేంటోయ్! వాళ్లకూ ఉంటాయి కలలూ కనుకొలకలూ. మూడేళ్ల చిట్టి కుమార్తెను చూసుకుని ఆ యానాది తల్లికి ఎంత మురిపెమో. చింకి పాతల్లో ఉంటేనేం... బంగారు భరిణె. వైడూర్యాల రాశి. ఒకరోజు తంగేడుపూలు తెచ్చి కూతురి చెవులకు జూకాలుగా చేస్తుంది. మరోరోజు పచ్చగన్నేరుపూల మాల వేస్తుంది. ఓయమ్మా... ఎంత బాగుందో నా బంగారు కూతురు. వీటికే ఇంత బాగుంటే బంగారు నగ వేస్తే ఇంకెంత బాగుంటుందో! పక్కనే షావుకారు ఇల్లు. అక్కడే మెడలో కంటెతో ఆడుకుంటున్న షావుకారు కూతురు. ఆ పిల్ల మెడలోని కంటె తీసి తన కూతురి మెడలో వేసి ఒక నిమిషం చూసుకుంటుంది. పాపం... యానాది తల్లి. కూతురితో సహా జైల్లో పడుతుంది. దొంగతనం చేసినందుకని జనం అనుకున్నారు. కూతురికి ముస్తాబు చేసినందుకు అని యానాది అనుకుంది. చింతాదీక్షితులు– 'అభిప్రాయభేదం' కథలో. ఉన్నవి పన్నెండు రూపాయలు. చీరేమో ఇరవై రెండు రూపాయలకు తక్కువ రావడం లేదు. 'కొంచెం... కొంచెమైనా తగ్గదంటారా'.... 'ఇదేం శుక్రవారం సంత కాదు బేరాలాడ్డానికి'.... ఆ అవమానానికి తండ్రి లోలోపల నెత్తురు కక్కాడు. కూతురు భూమిని చీల్చుకు కూరుకుపోవాలనుకుంది. ఏమడిగిందని... జరీ అంచు తెల్లచీర. ఆరో ఏట నుంచి ఆశ పడుతుంటే పదహారో ఏటకు తండ్రి ఎల్లాగో పన్నెండు రూపాయలు సంపాదించి షాపుకు తీసుకెళితే మెడకు బిగ వేసుకునే రేటు. 'ఇంతుంటుందని తెలియదమ్మా'... 'పర్లేదు పోదాం పద నాన్నా'.... ఇప్పుడు కాకపోతే మరోసారి... ఇరవై రెండు రూపాయలు సంపాదించి వెళ్లి కొనుక్కోవాలి... పిచ్చిదానా... అప్పటికా చీర అరవై ఆరు రూపాయలు ఉంటుందే! రావిశాస్త్రి కథ కదూ ఇది. ఎవరి ముస్తాబులు వారికి ఉంటాయి. అందుకు పాకులాడటమూ ఉంటుంది. చక్కదనం ప్రతిజీవి ప్రాథమిక లక్షణం. చక్కదిద్దుకోవాలనుకోవడం స్వాభావికం. అయితే మనిషికి తప్ప ఇతర జాతుల అంతర్ కొలతల్లో అందమూ, అంద వికారమూ ఉండదు. చిలుకల అందం చిలుకలది. కోయిలల అందం కోయిలలది. అలాగే సిరిగల వారి అందం సిరిగల వారిదైతే సాదాసీదా గడపల్లోని ముగ్గుల, మందారాల అందం వాటిదీనూ! ఏ సింగారమూ లేకపోయినా పెరట్లో కాసిన్ని చేమంతులు పూయకపోవు. ముడిచి మెరవగలరు తళుక్కున. వారేనా? ఎర్ర ఇటుకలు తల మీద ఉన్నప్పుడు, నల్ల నీటికడవ నడుమున మోస్తున్నప్పుడు, కాలే ఇనుముపై సమ్మెట పోటు వేసే సమయాన గాజులు గలగలలాడుతున్నప్పుడు, నారు గుచ్చుతున్నప్పుడు, పిల్లలు కోరిన చెట్టుకాయను పకపకా నవ్వుతూ దోటీతో రాలుస్తున్నప్పుడు, బాబును స్కూల్లో దింపి ఆఫీసుకు వెళ్లే తొందరలో పౌడర్ రాసుకోనప్పుడు, గట్టిగా అరుస్తున్నప్పుడు, మెత్తగా మాట్లాడుతున్నప్పుడు, ఒక రాత్రి స్నానమాడి ముస్తాబైనపుడు, పురుడుకని పుట్టింటికి చేరినప్పుడు... ఉంటాయి అందమైన సమయాలు ప్రతి ఒక్కరికీ! అందం లేనిదెవ్వరికి? 'నిను చూసి కోరునేమో ప్రతి కన్నూ... ప్రియా... వారికి నా దృష్టి ఎక్కడ?' అన్నాడొక కవి. చూపు వేరు. దృష్టి వేరు. సౌందర్య దృష్టిని కనుగొనేవారు ప్రతి సందర్భంలో, ప్రతి సాధారణతలోనూ కనుగొంటారు. గరిక పచ్చ మైదానాలదే రంగైతే... తుపానులు రేగే ఎడారుల బంగారు వర్ణాన్ని ఏమనాలి? ఉన్నది ఉంటుంది. ఉన్నది ఏదైనా అది బాగుంటుంది. ప్రపంచ అందాల పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయి. వేడుకల కళ వేడుకలది. ఇదే సమయంలో పోషక ఆహారం, తగిన విశ్రాంతి, ఆర్థిక స్వాతంత్ర్యం, మాటకు విలువ, సంపదలో అధికారంలో సమ భాగస్వామ్యం కలిగిన ఆత్మగౌరవ జీవన సౌందర్యం ప్రతి మహిళకూ హక్కుగా ఉండాలని కోరుకోవడం సముచితమే! అది దృష్టి.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

మొదటి పేజీ తరువాయి

చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు– మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కుందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# హైదరాబాద్ మెంట్రోకు అరుదైన

మొదటి పేజీ తరువాయి

ప్రపంచంలోనే ఎంతో పేరొందిన అతిపెద్ద పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టు అంటూ అందులో ప్రముఖంగా ప్రస్తావించింది. హైదరాబాద్ మెట్రో రైల్‌కు ఐఎస్‌బీ, స్టాన్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి ఇప్పటికే సముచితమైన గుర్తింపు లభించింది. మన మెట్రో విజయగాథను పరిశోధనా పత్రాలుగా ప్రచురించాయి. తాజాగా హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సారథ్యంలో మెట్రో రైల్ వ్యవస్థ ఒక ప్రముఖ రవాణా వ్యవస్థగానే కాకుండా మౌలిక వసతుల కల్పనలో నూతన ఒరవడిని ప్రదర్శించిందని, పీపీపీ విధానంలో ప్రపంచంలోనే విశేషమైన ప్రాజెక్టుగా అవతరించిందని హార్వర్డ్ వర్సిటీ తన పరిశోధనా పత్రంలో స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురైన అనేక సవాళ్లను వ్యూహాత్మకంగా అధిగమిస్తూ, నిర్మాణంలోనూ, నిర్వహణలోనూ ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ పరుగులు తీస్తోందని పేర్కొంది. మెట్రో మ్యాన్‌గా పేరొందిన ఎన్వీఎస్ నైపుణ్య శైలిని, నాయకత్వ లక్షణాలను ప్రధానంగా ప్రస్తావించింది. హైదరాబాద్‌లో ఉన్న ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ప్రొఫెసర్లు, పరిశోధకులు.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు స్థాపనకు బీజం పడినప్పటి నుంచి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వ ప్రతిపాదనలను, ఆలోచనలను నిర్మాణాత్మకంగా అమలు చేసిన తీరుపై 'హైదరాబాద్ మెట్రో – ఆలోచన నుంచి అమలు వరకు'అనే ప్రధాన శీర్షికన తమ ప్రతిష్టాత్మక హార్వర్డ్ బిజినెస్ జర్నల్‌లో ప్రచురించింది 'పీపీపీ పద్ధతిలో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్ట్'అనే ఇతివృత్తంతో చేసిన పరిశోధనను హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఒక కేస్ స్టడీగా తీసుకుంది.

### ఎన్వీఎస్ కృషి అపూర్వం

నగర రవాణా సమస్యలను పరిష్కరించేందుకు 2006లో ఎన్వీఎస్ రెడ్డి మెట్రో ప్రాజెక్టుకు ఆలోచన చేశారని పరిశోధన పత్రం తెలిపింది. మేటాస్ పతనం, భూసేకరణ సమస్యలు, అనేక రకాల ఆందోళనలు, రాజకీయ ఒడిదుడుకులు వంటి అడ్డంకులను అధిగమించి, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో కూడిన మెగా ప్రాజెక్టుగా అవతరించిందని పేర్కొంది. హైదరాబాద్ నగరానికి మెట్రో రైల్ ఆవశ్యకతను, ఆ ఆవశ్యకతకు కార్యరూపం ఇచ్చి ఏ విధంగా అమలు చేశారో వివరించింది.

ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజా రవాణా వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పు వచ్చినట్లు పేర్కొంది. ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయడానికి ఎన్వీఎస్ రెడ్డి అనుసరించిన విధానం, చేసిన కృషి అపూర్వమైనదని అభివర్ణించింది. విలక్షణమైన ప్రణాళికా తీరు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక విషయాలపై లోతైన అవగాహన, సమస్యలను అధిగమించే నాయకత్వ సామర్థ్యం ఈ ప్రాజెక్టును చరిత్రలో నిలిచిపోయేలా చేశాయని స్పష్టం చేసింది.

# నాగార్జున సాగర్‌లో మిస్ వరల్డ్ భామల సందడి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సంప్రదాయ వాద్యకచేరీ కొనసాగుతుంది. విందులో తెలంగాణకు సంబంధించి హైదరాబాద్ ధమ్ కీ బిర్యానీ, ఖుర్బానీ కా మీఠా, బగారా బైంగన్, పత్తర్ కీ ఘోష్, పనీర్ టిక్కా, పులావ్, దహీ వడ, పానీపురి, బాదుషా, గులాబ్ జామూన్ లాంటి వంటకాలు రుచి చూపించనున్నారు. ధమ్ కీ బిర్యానీ ఎక్కువ మసాలా ఘాటు లేకుండా తయారు చేయాలని ఆదేశించారు.

ఇక యూరప్, ఆఫ్రికా, ఆమెరికా, కరేబియన్, ఆసియా ఓషియానా ప్రాంతాల సుందరీమణులు సైతం ఉన్నందున వారి స్థానిక వంటకాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. పోటీల్లో పాల్గొనే సుందరీమణుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరంలోని నాలుగు ఫైవ్ స్టార్ హోటళ్లనుంచి మెనూ తెప్పించి పరిశీలించి, ఒక హోటల్‌కు ఆర్డర్ ఇచ్చారు.

ఆసియా వంటకాలలో సుషీ (జపాన్), డిమ్‌సమ్ (చైనా), థాయ్ గ్రీన్ కర్రీ (థాయ్‌లాండ్) వంటివి, యూరోపియన్ వంటకాలైన ఇటాలియన్ పాస్తా, ఫ్రెంచ్ రాటటౌలీ, స్పానిష్ పాయెల్లా, అమెరికా ఖండానికి సంబంధించిన మెక్సికన్ టాకోస్, బ్రెజిలియన్ ఫెయిజోడా, అమెరికన్ బార్బెక్యూ రిబ్స్ లాంటివి, ఆఫ్రికాకు చెందిన ఇథియోపియన్ డోరో వాట్, మొరాకన్ టాగిన్, హమ్మస్‌తో పాటు మెడిటరేనియన్ ఫలాఫెల్, క్వినోవా సలాడ్ లాంటి వాటిని వడ్డించే వీలుందని సమాచారం. మెనూను మిస్ వరల్డ్ లిమిటెడ్ ప్రతినిధులకు చూపి వారు అనుమతించినవే సిద్ధం చేస్తారని తెలుస్తోంది. మే 26న హైటెక్స్‌లో జరిగే గలా డిన్నర్ సందర్భంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కూడా ఉంటుందని చెబుతున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి: ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. "టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలి. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యత? నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

### పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం..

నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నా" అని కవిత తెలిపారు.

# బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే

మొదటి పేజీ తరువాయి

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు– బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు– చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16–17 కిలోమీటర్ల రి–టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ– రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు–ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# 20 మంది మావోయిస్టుల మృతి.. కుటుంబ సభ్యులకు అప్పగింత

మొదటి పేజీ తరువాయి

### మావోయిస్టుల దుశ్చర్య

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. జిల్లాలోని వేర్వేరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇన్ఫార్మర్ల నెపంతో ఆదివారం రాత్రి నలుగురు వ్యక్తులను కిరాతకంగా హత్య చేశారు. ఒకే రోజు జరిగిన ఈ ఘటనతో ఆయా ప్రాంతాల్లోని ఆదివాసీలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఘటనలపై పోలీసులు విచారణ చేపట్టారు.

# అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 12 :** నియోజకవర్గంలో ని జగత్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ మరియు లెనిన్ నగర్ శాఖల మహాసభలు శాఖ కార్యదర్శి హరినాథ్ రావు, సాయిలు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలను నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా జరుగుతుందని ఈ మహాసభలకు గత మూడు సంవత్సరాల నుండి నాయకత్వం చేసిన కార్యక్రమాలు సమీక్షించుకొని రాబోవు మూడు సంవత్సరాల కాలంలో పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన కార్యక్రమాలను నిర్ణయించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో




లేనప్పటికీ ఇల్లు లేని నిరుపేదలకు లక్షల ఎకరాల పంచిన చరిత్ర ఉందని ఇంతటి చరిత్ర ఈ రాష్ట్రంలో దేశంలో ఏ పార్టీకి లేదని అన్నారు, ప్రజల అవసరాలైనటువంటి భూమి విద్య ఉపాధి గురించి మాట్లాడకుండా బూర్జువా వర్గాల ప్రతినిధులు అయినటువంటి పార్టీలు కులం, మతం పేరు తో ప్రజల మధ్య చర్చలు తీసుకొస్తుందని, ప్రజలు ఆలోచించకుండా రాజకీయ నాయకులు డబ్బులు మద్యం పంచి రాజకీయాలను కలుషితం చేశాయని, సిపిఐ పార్టీ మాత్రం డబ్బులు మద్యం పంచకుండా నీతిగా రాజకీయాలు చేస్తుందని, బూర్జువా పార్టీలు డబ్బులు మద్యం మొత్తం కులం లేకుండా రాజకీయాలు చేయలేవని అన్నారు. యువకులు బిజెపి ఆర్ఎస్ఎస్ లు చేసే మతోన్మాద రాజకీయాల ఉచ్చులో పడవద్దని, పేద ప్రజలకు భూమి, విద్య, వైద్యం, ఉపాధి కొరకు ఉద్యమించే పార్టీలకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా సమితి జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పార్టీ నియోజకవర్గ కోశాధికారి సదానంద, దక్షిణామూర్తి, శ్రీనివాస్, లక్ష్మి, కమలమ్మ, వీరస్వామి, రామ్ రెడ్డి, జంబు, మోహన్, సంపత్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. బీరప్ప నగర్ శాఖ కార్యదర్శిగా శ్రీనివాస్ చారి, సహాయ కార్యదర్శులుగా దక్షిణామూర్తి, శీను లెనిన్ నగర్ శాఖ కార్యదర్శిగా ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శిగా సంపత్లను ఎన్నుకున్నారు.

# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా



మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా 5వ మహాసభలను విజయ వంతం చేయండి

**- కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి**

**- పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి**

**జగిత్యాల (మన వెలుగు) మే 12 :** ఈనెల 14న కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో జరుగనున్న పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను విజయ వంతం చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి పిలుపు నిచ్చారు. సోమవారం జగిత్యాల లోని ఆర్డీవో చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షతన పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు మహా సభల కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదన కుమార స్వామి మాట్లాడుతూ.. ఈనెల 14 బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో ఈ మహా సభలు జరుగుతాయని అన్నారు. జగిత్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నలు మూలల నుండి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు, సామాజిక వేత్తలు, కార్మికులు, కర్షకులు, విద్యా



వంతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై బహిరంగ సభలో వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావు, సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి లు ప్రసంగిస్తారని ఆయన వివరించారు. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామ్య వాదులు, హక్కుల సంఘాలు, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాయని ఆయన వివరించారు. మావోయిస్టు పార్టీ రెండు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూ ల ద్వారా శాంతి చర్చలకు తాము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తామని తెలిపారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పీస్ కమిటీ, దేశ వ్యాప్త మేధావుల కమిటీ శాంతి చర్చలకై కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లు చర్చలకు సమ్మతమని కేంద్రానికి లేఖ రాస్తామని బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో వెల్లడించారని ప్రజలు హర్షధ్వానాలతో జై కొట్టారని సూచించారు. దేశంలోని వామపక్షాలు, ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలనే సమయంలో కరీంనగర్ లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఐదవ మహాసభలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత, ఉపాధ్యక్షులు నార వినోద్, కార్యవర్గ సభ్యులు బి.లక్ష్మణ్, కడ రాజన్న, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, టిఫిజాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజ మల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు చెట్టి రాజేశ్వర్, ముంజాల సత్తయ్య గౌడ్, కొప్పుల శంకర్, నారపాక నర్సన్న, గంగరాజు, నార పాక రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వినిత్

**మెట్ పల్లి (మన వెలుగు) మే 12 :** పట్టణంలోని తిరుమల నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కిషోర్ కు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ను సంప్రదించగా పట్టణంలోని ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యుడు ఐసీఐసీఐ బ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న నడికూడ వినిత్ ని




సంప్రదించగా వినిత్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. వినిత్ సమయంతో సంబంధం లేకుండా రక్తం ఎప్పుడు అవసరం అయిన ఇయ్యడానికి సిద్ధంగా ఉంటాడు, తను రక్తం ఇచ్చి 4 నెలల సమయం అయ్యిందని ఎవరికైనా రక్తం అవసరం అయితే ఫోన్ చెయ్యమని అంటూ ఉంటాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన నడికూడ వినిత్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇండియన్ టైగర్స్ యూత్ సభ్యులు, ఐసీఐసీఐ బ్యాంక్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# శ్రీ చైతన్య పేరుతో మోసం

**- ప్రజవాణిలో అదనపు కలెక్టర్ కు టీజీవీపీ ఫిర్యాదు**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే12 :** నగర శివారులోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో పూర్తిగా నిర్మాణం కాని భవనాన్ని చూపుతూ శ్రీ చైతన్య పేరుతో విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నారని టీజీవీపీ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజవాణిలో అదనపు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో కొనసాగుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థలకే సరైన అనుమతులు లేకపోగా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో భవనాన్ని చూపి విద్యాశాఖ అధికారులనుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అడ్మిషన్స్ చేసి విద్యార్థుల తల్లి తలిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. బాధ్యులను వెంటనే పట్టుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసే విధంగా పోలీస్ అధికారులను ఆదేశించాలని కోరారు. తక్షణమే డీఈవో స్పందించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో నగర నాయకుడు వినయ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ పరీక్షల తాజా షెడ్యూలు విడుదల

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ రెగ్యులర్ రెండవ, నాలుగవ,ఆరవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ (2020 నుండి 2024 బ్యాచ్ ల కు) ఒకటవ, మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 14 నుండి ప్రారంభమవుతాయని గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అనివార్య కారణాల వలన ఈ పరీక్షలు 14వ తేదీకి బదులుగా ఈ నెల 16 తేదీ నుండి ప్రారంభం కానున్నాయని, తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు 24,500 విద్యార్థులు 32 సెంటర్లలో హాజరవుతారని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య.కే. సంపత్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

# నిల్యా నాయక్ మృతి తీవ్రంగా కలిచివేసింది

**బీఆర్ఎస్ నాయకులు వై. రవీందర్ యాదవ్**

కేశంపేట మండలం కాకునూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త, మలిదశ ఉద్యమకారుడు వడ్త్యవత్ నిల్యా నాయక్ మృతి తీవ్రంగా కలిచివేసిందని బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి జరిగిన ప్రమాదంలో నిల్యా నాయక్ మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు వారి స్వగృహానికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్

# అనుమతులేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

**- విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని కోచింగ్ సెంటర్ లను మూసివేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (ఎఐఎస్ఏ, యుఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో లక్షల్లోంచ వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ కనీస అర్హతలు లేకుండా ఎలాంటి రక్షణ లేకుండా అధికారుల అనుమతులు లేకుండా ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ఐఐటి, నీట్, జేఈఈ,అడ్వాన్స్ 8,9,10 క్లాస్ లకు,నవోదయ,గురుకుల,గ్రూప్ కోచింగ్ లంటు అడ్వాన్స్ ఇంటర్మీడియట్ లకు 45000 50000 నుండి 120000 వరకు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. అలాగే నిజామాబాద్ నగరంలో ముఖ్యంగా వినాయకనగర్,కంటేశ్వర్,అర్సపల్లి ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కనీస వసతులు లేకుండా 200 పైగా ఈ కోచింగ్ సెంటర్స్ యదేచ్ఛగా నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు.



అదేవిధంగా విద్యార్థి సంఘాలుగా అనేక సందర్భాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తీరుమారడం లేదన్నారు. అలాగే కొన్ని సందర్భాలలో జిల్లా విద్యాశాఖ అధికారులకు తమకేమీ సంబంధం లేదన్నట్టు తమ పరిధిలో రాదని బాధ్యతారహిత సమాధానాలు చెప్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్లను చర్యలు తీసుకోవాలని లేనియెడల విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శి జ్వాల, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యూసఫ్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 121 ఫిర్యాదులు

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,



అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించిన జిల్లా పాలనాధికారి

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలందిస్తున్న తోట రాజశేఖర్ కు జాతీయ స్థాయిలో రెడ్ క్రాస్ అవార్డు వరించిన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు రెడ్ క్రాస్ జిల్లా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న తోట రాజశేఖర్ ను ప్రత్యేకంగా



సత్కరించి అభినందించారు. గత అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం అభినందనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన వడదెబ్బ నివారణ సూచనా పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలలో అవగాహన పెంపొందించడంలో రెడ్ క్రాస్ కొనసాగిస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో బ్లడ్ డొనేట్ సేవలు అందిస్తున్నారని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, ఇంచార్జి ఆర్.డి.ఓ స్రవంతి, డి.పి.ఓ శ్రీనివాస్ రావు, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, టీఎన్జీఓ ల సంఘం అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు , కోశాధికారి కరిపే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవి సిసి రోడ్లా! రోజుకింత దుమ్ముల సిమెంటు ఉడి పోతుంది: ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

**నెల తిరగకముందే నెర్రెలు వచ్చేషాయి నాయకుల లోపమా..! లేదా కాంట్రాక్టర్ల లోపమా...!**

**పర్యవేక్షణ అధికారులు రోడ్డు వేసే సమయంలో పరిశీలించవలసిన అవసరం ఉందా లేదా..?**





గ్రామాలలో గల్లి గల్లి లో సిసి రోడ్లు వేయాలన్న ప్రభుత్వ ఆశయం మంచిదే అయినప్పటికీ గ్రామాలలో నాయకులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాణ్యత లేకుండా సిసి రోడ్లు వేస్తూ ఉండడం వలన అవి కాస్త సిసి రోడ్లు వేసిన కనీసం నెల కూడా గడవకముందే రోజుకో రకంగా సిమెంటు మట్టి రోడ్డు లాగా దుమ్ము లేచి పోతున్నదని పరిగి మండల పరిధిలోని నస్కల్, మల్లెమోని గూడెం గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.పరిగి శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి మీ మీ గ్రామాలలో సిసి రోడ్లు లేని ప్రతి వాడలో సిసి రోడ్లు వేయించుకోవాలని ఆయా గ్రామాల నాయకులకు చెప్పి ఆయా కాలనీలో సిసి రోడ్లు వేయుటకు లక్షల నిధులు మంజూరు చేయించారు.కానీ అక్కడి స్థానిక నాయకులు సిసి రోడ్డు వారు వేయలేరు కనుక ఆ సీసీ రోడ్డు పనులను కాంట్రాక్టర్కు అప్పచెప్పారు. కాంట్రాక్టర్ సైతం ఆయా కాలనీలో సిసి రోడ్డు వేశారు. కానీ ఇప్పుడు ఆ రోడ్డు కాస్త మట్టి రోడ్డు లాగా రోడ్డుపై వాహనాలు పోతే దుమ్ము లేవడం సీసీ రోడ్డు వేస్తున్న సమయంలో అందులో కలిపిన డస్ట్ దుమ్ముగా లేచి లోన కంకర సైతం బయటికి వస్తుండడం పట్ల ప్రజలు తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు పెట్టి లేక లేక కాలనీలలో సిసి రోడ్లు పడుతున్నాయంటే ప్రజలు ఎంతో సంతోషించారు. కానీ ఆ సీసీ రోడ్లు మూడు నల్లా ముచ్చటగానే మారుతాయని ఆయా కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేక లేక మా కాలనీలో రోడ్లు వేశారు. ఇదేం సీసీ రోడ్డు బాబు అప్పుడే లేచిపోతున్నది. అవతల కాలనీలో గతంలో ఎప్పుడో వేశారు అయినా ఇప్పటికీ అక్కడ దుమ్ము లేవడం లేదు. మరి ఈ రోడ్డు ఎందుకు దుమ్ము లేచిపోతున్నది అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. మరి ఆయా కాలనీలా నాయకుల లోపమా? లేక ఆ కాలనీలలో రోడ్డు వేసిన కాంట్రాక్టర్ లోపమా? సీసీ రోడ్డు వేసే సమయంలో నాణ్యత పాటించకపోవడం వల్లనే రోడ్డు ఈ విధంగా పోతుందా! నాణ్యత పాటించాలంటే స్థానిక నాయకుల కాంట్రాక్టర్ల సంబంధిత పర్యవేక్షణ అధికారులు అసలు పర్యవేక్షణ అధికారులు సీసీ రోడ్డు వేసే సమయంలో అక్కడ వచ్చి పర్యవేక్షణ చేయవలసిన అవసరం ఉందా? లేదా? నాణ్యత లేకుండా రోడ్డు వేశారా? మరి రోడ్డు వేసేటప్పుడు అధికారులు రాలేరా! వారి పర్యవేక్షణ లేకుండా రోడ్లు వేస్తారా! సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండా నాణ్యత పాటించకపోవడం వల్లనే ఇటువంటి పరిస్థితులు ఎదురవుతాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు సిసి రోడ్డు వేసే సమయంలో కనీసం ఇంత ఇసుక కూడా కలపకుండా అంతా డస్ట్ వేసి రోడ్డు వేశారు అందుకే రోడ్డు ఈ విధంగా రోడ్డు వేసి నెలరోజులు గడవకముందే రోడ్డు అంత పగుళ్లు వచ్చిందని మల్లెమోని గూడెం గ్రామానికి చెందిన అల్లాడి భీమయ్య మీడియా ముందుకు వచ్చి వాపోయారు. ఇది ముమ్మాటికి డస్ట్ వేయడం వల్లనే రోడ్డు ఈ విధంగా పగుళ్లు వచ్చిందని నాణ్యత లేదని అల్లాడి భీమయ్య తీవ్రస్థాయిలో ఆరోపించారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకపోతే ఇకముందు పూర్తి స్థాయిలో రోడ్ల తిప్పలు దేవుడెరుగు కానీ ప్రభుత్వ నిధులు పూర్తిస్థాయిలో దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం దృష్టిలో ఈ గ్రామానికి పలాని కాలనీలో రోడ్డు వేయడానికి ఎన్ని లక్షల నిధులు ఇచ్చామని రికార్డులు ఉంటాయి సంవత్సరం గడవకముందే రోడ్డు పోయే పరిస్థితి వస్తుంది దీనంతటి కారణం ఎవరు? మేము ఎవరిని అడగాలి అయ్యా అధికారులారా! స్థానిక ప్రజాప్రతినిధులారా! ఇప్పటివరకు ఇటువంటి రోడ్లు వేశారు. ఇకముందు ఇటువంటి రోడ్లు వేయకండి ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయకండి. ఇప్పుడు వేసిన రోడ్ల పరిస్థితి ఏమిటి? దీనికి బాధ్యులు ఎవరు? ఇక ఈ రోడ్ల పరిస్థితి ఇంతేనా?

ప్రతి కాలనీలో సిసి రోడ్లు ఉండాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్రామానికి లక్షల రూపాయలు ఇస్తున్నారు. కానీ అది కాస్త పన్నీరులో పోసిన బూడిద మాదిరిగా మారుతున్నది. మీరు తగు చర్యలు తీసుకుంటేనే గ్రామాలలో మీ హయాంలో వేస్తున్న సిసి రోడ్లు 10 కాలాలపాటు నాణ్యతగా ఉంటాయి కానీ తప్పు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోండి! ప్రజలు మీ వెంబడి ఉన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకుడు అంటూ మేము మిమ్మల్ని నమ్ముతున్నాం ఎమ్మెల్యే ఒక్కసారి వేసిన రోడ్ల గురించి ఆలోచించండి అంటూ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఐకమత్యంగా వుండండి - గ్రామాభివృద్ధికి పాటుపడండి

**- పున్నూరు గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.**

**- అనుమతి లేకుండా గ్రావెల్ దందా చేస్తే ఉపేక్షించేది లేదు.**

**- ఉచిత ఇసుక తోలకమైన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకే..**

**- అక్రమార్కులను ప్రోత్సహించను, అవినీతి రహిత కోవూరు సాధనే నా లక్ష్యం.**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పున్నూరు గ్రామ అభివృద్ధి కోసం చేయవలసిన పనుల గురించి ఆమె స్థానిక నాయకులతో చర్చించారు. పున్నూరు గ్రామంలో నిరుపయోగంగా వున్న దొరువును స్థానిక అవసరాల కోసం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి చేసి గ్రామ పంచాయతికి స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ పున్నూరు - లేబూరు గ్రామస్థుల అభ్యర్ధన మేరకు అధ్వానంగా వున్న లింకు రోడ్డును అత్యవసర అవసరాల కోసం దాదాపు 5 లక్షలు వెచ్చించి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తాత్కాలికంగా నిర్మించామన్నారు. ఎంపి లాడ్స్ ద్వారా కానీ లేదా పంచాయతి రాజ్ నిధులు ద్వారా కానీ త్వరలోనే లేబూరు పున్నూరు రోడ్డును పూర్తి స్థాయిలో వేయడమే కాకుండా కల్వర్టు నిర్మాణం కూడా చేపట్టి వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా చేస్తానన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పున్నూరు - మూలపాడు వాసులు స్మశానం కోసం కొన్న భూమిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ నిధుల మంజూరుచేయిస్తానన్నారు. పున్నూరు, ఉపాధి హామీ పథకం భాగంగా ఆమె టెంకాయ మొక్కలను నాటి టెంకాయ చెట్లు పెంచే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ మూలపాడు, అంకమ్మ సత్రం, ఎస్సి, ఎస్టీ కాలనీలలో మీ 700 కొబ్బరి చెట్లు పెంచే కార్యక్రమాన్ని చేపడతామని 4 సంవత్సరాల తరువాత కొబ్బరి చెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ అవసరాల కోసం వినియోగించుకునే వెసలుబాటు కల్పిస్తామన్నారు. గ్రామ నాయకులు స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుంటేనే రాజకీయంగా మనుగడ సాధించగలరని సూచించారు. విభేదాలను పక్కన పెట్టి గ్రామాభివృద్ధికి పాటు పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు హితోపదేశం చేశారు. అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేస్తే సహించేది లేదన్నారు. ఇసుక, గ్రావెల్ ఏవైనా సరే అధికారుల అనుమతితో పగలు మాత్రమే తోలుకోవాలని ఆమె సూచించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరుకు తూట్లు పొడిచి తనకు చెడ్డ పేరు తేవద్దని నాయకులను కోరారు.ఈ కార్యక్రకమంలో ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, జిల్లా టిడిపి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ చెంచుకిషోర్ యాదవ్, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకులు చంద్రమోహన్ రెడ్డి, చిట్టిబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- రైతులకు సబ్సిడి పై వ్యవసాయ పరికరాలు పంపిణి.**

**- కొత్త రేషన్ కార్డులు నమోదు చేసుకోండి.**

**- పైడేరు కెనాల్ పై బ్రిడ్జ్ నిర్మాణానికి కృషి.**

**- స్పౌజ్ పెన్షన్ కు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోండి.**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**





ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు మారుమూల గ్రామాలకు చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తాపత్రయ పడుతుంటారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి వ్యాఖ్యానించారు. బుచ్చిరెడ్డి పాళెం మండలం రెడ్డిపాళెం గ్రామంలో 10 లక్షల 60 వేలు వెచ్చించి వేసిన 2 సిసి రోడ్లను ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పవర్ స్ప్రేయర్స్ తదితర వ్యవసాయ ఉపకరణాలను ఆమె అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తుతం పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోయినట్లయితే ఆ భర్త పెన్షన్ వెంటనే భార్యకు అనగా వితంతు పింఛను'స్పౌజ్'ఆప్షన్ అయ్యిందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు లేని వారు రేషన్ కార్డుల కోసం సమీప సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్లు లాంటి అభివృద్ధి పనులు జరిగాయంటే 2014 - 19 మధ్య టిడిపి పాలనలో జరిగినవే తప్ప గత ఐదేళ్లల్లో ఏ ఊర్లో కూడా తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. స్థానిక సమస్యలపై ఆమె వినతి పత్రాలు స్వీకరిస్తూ రెడ్డిపాళెంలో గ్రామంలో తాగునీటి పైప్ లైన్ తరచూ లీకులు కావడం, ప్రెషర్ ఎక్కువైనప్పుడు పైపులు పగిలి పోయి నీటి సరఫరాకు అంతరాయం కలిగే సమస్యను గ్రామీణ తాగునీటి సరఫరా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రీ సర్వేలో జరిగిన అవకతవకలను రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. రెడ్డిపాళెం సమీపంలో శిథిలావస్థకు చేరిన పైడేరు కెనాల్ పై గల బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి ఆమె హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి, బుచ్చి టిడిపి రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, సీనియర్ టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు సుబ్బారెడ్డి, పెంచల్ రెడ్డి, వెంకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 2 రోజుల జైలు శిక్ష

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 2 రోజుల జైలు శిక్ష...వివరాల్లోకి వెళ్తే కొండారెడ్డి పాలెం ,ఆంధ్రప్రదేశ్ కి చెందిన మాచానూరు కొండయ్య (22)అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతుండగా జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ గారు సంబంధిత వ్యక్తి పై కేసు నమోదుచేసి కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి కరుణాకర్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కొండయ్యకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

# ఘనంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జన్మదిన వేడుకలు

**- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 12 :** నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా నగరం అంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి పార్టీ నాయకులు,శ్రేయోభిలాషులు, అభిమానులు,కార్యకర్తలు తమ ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని నగరంలో ఆలయాలలో ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు,రక్తదాన శిబిరాలు,పెద్దఎత్తున నిర్వహించారు. శ్రీవాసవి కన్యాకాపరమేశ్వారి ఆలయం,నీలకంఠేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. నీలకంఠేశ్వర ఆలయంలో మహా అన్నదానం,దుబ్బ అరుంధతి నగర్ లో అన్నదానం,నాగారం 80 క్వార్టర్స్ లో అన్నదానం, పీఎల్ ఎంఎస్ వద్ద గల పెట్రోల్ బంక్ దగ్గర అన్నదానం, కొత్త గంజ్ లోని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం,మార్వాడి గల్లీ డిఎస్ఎన్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో దాదాపు వందమంది రక్తదానం చేసారు. ఖలీల్ వాడిలోని పలు చోట్ల మొక్కలు నాటడం జరిగింది. వర్ని చౌరస్తాలో మజ్జిక పంపిణి వంటి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తన మీద ప్రేమ అభిమానాలతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సేవ కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు. తనను ఆదరించే బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు , కార్యకర్తలకు రుణపడి ఉంటానని తెలిపారు.





# కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ స్థాయి సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే12 :**





మహబూబాబాద్ జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర ఫంక్షన్ హాల్ నందు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అబ్జర్వర్ పొట్లం నాగేశ్వరరావు, రవళి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది అని పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. నాయకులైనా,కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో,కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా, నామినేటెడ్ గా పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బాలీవుడ్‌లో మరొకటి?





తెరపై సహజమైన నటనతో.. అదిరిపోయే స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగించే కథానాయిక శ్రీలీల.. బాలీవుడ్‌లో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడామె మరో హిందీ ప్రాజెక్టుకు ఓకే చెప్పినట్లు సమాచారం. విక్రాంత్ మాస్సే, లక్ష్య ప్రధాన పాత్రల్లో 'దోస్తానా 2' రూపొందుతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. కరణ్ జోహార్ నిర్మాత. ఇప్పుడీ చిత్రంలో కథానాయికగా శ్రీలీలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దీని గురించి ఆమెతో చర్చలు చేస్తున్నారని.. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం శ్రీలీల జాబితాలో 'మాస్ జాతర', 'పరాశక్తి' తదితర చిత్రాలు ఉన్నాయి.

# 'స్వయంభూ'.. టీజర్ సిద్ధం!

'కార్తికేయ 2' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు కథానాయకుడు నిఖిల్. ఇప్పుడాయన నుంచి రానున్న మరో పాన్ ఇండియా చిత్రం 'స్వయంభూ' భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న ఈ సినిమాని బి.మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంయుక్తా మేనన్, నభా నటేశ్ కథానాయికలు. ఈ సినిమా ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుందని తెలిసింది. జూన్ 1న నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా టీజర్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. జులై లేదా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది . చారిత్రక అంశాలతో ముడిపడి ఉన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమిది. నిఖిల్ ఇందులో శక్తిమంతమైన యోధుడి పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా కనువిందు చేయనున్నారు. సంయుక్త యాక్షన్, నభా పాత్రలకు యాక్షన్ ప్రాధాన్యమున్నట్లు తెలుస్తోంది. ఇది రెండు భాగాలుగా తెరపైకి వచ్చే అవకాశముంది. దీనికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# ఎన్టీఆర్ –నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్





పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు– తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు– బాలీవుడ్ తో పాటు– ఇటు– సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ–÷–ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు– చెబుతున్నారు.

# అలాంటివారితో ఇప్పుడు పనిలేదు..


## 'హెూమో నోవస్'లే అవసరం: పూరి జగన్నాథ్



'ఇప్పుడున్న ప్రపంచానికి పాత మనిషి అవసరం లేదు. వాడికి అంతం చెప్పి కొత్త మనిషిని సృష్టించాల్సిన అవసరం ఉంది' అని అన్నారు పూరి జగన్నాథ్ . తాజాగా ఆయన పూరీ మ్యూజింగ్స్ వేదికగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఓషో చెప్పిన 'హెూమో నోవస్' అనే కాన్సెప్ట్ గురించి వివరించారు. 'హెూమో నోవస్' అంటే ఎవరు? వారిలో ఎలాంటి లక్షణాలు ఉంటాయనే విషయంపై ఆయన మాట్లాడారు."ప్రపంచం మారుతోంది. జీవన విధానాలు మారుతున్నాయి. మానవ సంబంధాలు చాలా క్లిష్టంగా తయారయ్యాయి. ఈ సమయంలో మనిషి ఎలా ఉండాలి? ఎలాంటి ఆలోచనా విధానం కలిగి ఉండాలి? అనే దానికి ఓషో ఏం చెప్పారంటే ఒక కొత్త మానవుడు రావాలి. ఆ వ్యక్తి లక్షణాలు ఎలా ఉండాలంటే ఆనందం, సంగీతం, ప్రేమ, ధ్యానం, స్వేచ్ఛ, ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేసేవాడు అయి ఉండాలన్నారు. ఒక వ్యక్తి ఎలాంటి ముసుగులు లేకుండా తాను ఎలా ఉన్నాడో అలా బతకడం నేర్చుకుని ఉండాలి. ప్రతి క్షణాన్ని ఆస్వాదించే తత్వం అతనిలో ఉండాలి. సంప్రదాయ, నైతిక విలువలు పాటించకుండా తను నమ్మిన దానికి, ఆలోచించిన దానికి, విలువ ఇచ్చి వాటినే పాటించేవాడు అయి ఉండాలి. జాతి, మతం, దేశం వంటి భేదాలు లేకుండా భూమిని ఒకటిలా చూడగలిగే గ్లోబల్ సిటిజన్ అయి ఉండాలి. ఒక రెబల్‌లా ఆలోచిస్తూ, తిరగబడుతూ సమాజంలో పేరుకుపోయిన పాత సిద్ధాంతాలను ఏకిపారేసేవాడై ఉండాలి. ఎప్పుడూ మార్పును కోరుకునేవాడు. కొత్తదనం వైపు అడుగులు వేసేవాడై ఉండాలి""కొత్త వ్యక్తిని చూస్తే ఒక వైపు నుంచి జోర్బా మాదిరిగా, మరోవైపు నుంచి బుద్ధుడిగా కనిపించాలి. ఇది ఎందుకు చెప్పారంటే, మన చరిత్ర చూసుకుంటే 3000 సంవత్సరాల్లో ఐదు వేల యుద్ధాలు చేశాం. ఎప్పుడూ మతాల వల్ల కొట్టుకుంటూనే ఉన్నాం. నేను పాత మనిషిని మార్చాలనుకోవడం లేదు. వాడు మారడు కూడా. ఇప్పుడున్న ప్రపంచానికి పాత మనిషి అవసరం లేదు. వాడికి అంతం చెప్పి కొత్త మనిషిని సృష్టించాల్సిన అవసరం ఉంది. దానికి అతడు పెట్టిన పేరు హెూమో నోవస్. ఇదొక విజనరీ కాన్సెప్ట్. ఇందులో ఒక కవి, ఒక సైంటిస్ట్ ఉంటాడు. వాడిలో ఉన్న రెబల్ విధ్వంసాన్ని కోరుకోడు. అతడొక క్రియేటర్. యుద్ధాన్ని, చావును కాకుండా జీవితాన్ని ప్రేమను ప్రేమిస్తాడు. మానవ అంతర్గత విప్లవం కోసం ఎన్నో పద్ధతులను కనిపెట్టిన ఓషో సంప్రదాయ మానవత్వానికి విరుద్ధంగా హెూమో నోవస్‌ను కోరుకున్నాడు. ఇప్పుడున్న హెూమో సేపియన్స్ మారి హెూమో నోమస్‌గా మారాలని అతని కోరిక. నా తెలిసినంత వరకూ హెూమో నోవస్ అవసరమైన పరిణామం" అని పూరి జగన్నాథ్ తెలిపారు.

# నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్





టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు– తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు– తెలుస్తోంది.

# కన్నన్ కౌంట్‌డౌన్ షురూ




పాత్ర ఏదైనా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా పెట్టుకునే కథానాయకుల్లో విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ఒకరు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఏసీఈ'. రుక్మిణీ వసంత్ ఈ సినిమాతోనే తమిళంలోకి అడుగుపెట్టడం విశేషం. ఆరుముగ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే "ఏసీఈ' కౌంట్‌డౌన్ మొదలు" అనే వ్యాఖ్యతో ట్రైలర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో బోల్డ్ కన్నన్ అనే పాత్రలో కనిపించనున్నారు విజయ్. యాక్షన్ సీక్వెన్స్, ఆకట్టుకునే సంభాషణలతో సాగుతున్న ఈ ట్రైలర్‌తో.. సినిమాని దోపిడీ, జూదం నేపథ్యంలో తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. యోగి బాబు కీలక పాత్ర పోషించారు. 7సీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ సినిమాను నిర్మించింది.